

అడల్ట్స్ ఓన్లీ!

# గదిలోకి రాను!

**-పి.వి. రమణకుమార్**

''గదిలోకి రావడంతోటే అమాంతం గట్టిగా వాటేసుకోకూడదు. సున్నితంగా దగ్గరకు తీసుకోవాలి. మొరటుగా ముద్దు పెట్టుకోకూడదు. మధురంగా చుంబించాలి. విసురుగా మీదకు లాక్కోకూడదు. విసురుగా...విసురుగా...''

ఆ తర్వాత గుర్తుకు రావడంలేదు. మరికొన్ని క్షణాలు ఆలోచించాడు మధుకర్. రాఘవ చెప్పిన 'శుభకార్యానికి సూత్రాలు' ఆఖరి దశలో గుర్తుకు రావడంలేదు.

మళ్లీ మళ్లీ ఆలోచించాడు. విసుగేసింది. తన జ్ఞాపకశక్తి మీద తనకే కోపం వచ్చింది. ఎప్పుడూ అంతే ముఖ్యమైన పాయింట్స్ తప్ప అన్నీ గుర్తుంటాయి. అందుకే ఆర్డినరీ స్టడీస్, ఆర్డినరీ జాబ్, అసలు లైఫే ఆర్డినరీ. ఇక ఆ విషయాలకు గుడ్‌బై చెప్పి...

మరికొద్దిసేపటిలో గదిలోకి రాబోయే చందన చుట్టూ అలుముకున్నాయి అందమైన ఊహలు. అనుకోకుండా మ్యాచ్ సెటిల్ కావడం, పెళ్లి చూపులనే ఘట్టంలో చందనను ఎన్నిక చేయడం జరిగిపోయింది. చందన అందం మధుకర్‌ను మాయలో పడవేసింది. కన్ను మూసినా తెరిచినా ఆ అపురూప లావణ్య శిల్పమే సాక్షాత్కరిస్తున్నది. పెళ్లి అనబడే తతంగానికి మగపెళ్లివారు విధించే షరతులను చాలా వరకూ కాన్సిల్ చేయించాడు.


ఇది మధుకర్ వదిన మహాలక్ష్మికి నచ్చలేదు. అసలామెకు ఈ సంబంధమే ఇష్టంలేదు. తన చెల్లెలు పూర్ణిమను కాదని చందనను మధుకర్ సెలెక్ట్ చేసుకోవడం ఆవిడకి కోపం తెప్పించినా స్త్రీ సహజమైన అసూయ భగ్గుమన్నా దాన్ని తనలోనే అణుచుకుంది. చందన కంటే పూర్ణిమ ఏ విషయంలోనూ తీసిపోదు. కాకపోతే మధుకర్‌కు ఆమెను చేసుకోవాలన్న అభిప్రాయంలేదు.

మహాలక్ష్మి వత్తిడి తెచ్చినా, నేను చేసుకోనని తెగేసి చెప్పేశాడు. ఆ తర్వాత రెండు మూడు పెళ్లి సంబంధాలు వచ్చినా కొంతకాలం వేచి చూసాడేతప్ప తొందరపడలేదు. జీవితంలో బాగా ఆలోచించి తీసుకోవాల్సిన నిర్ణయాలలో పెళ్లి ఒకటి. దాన్ని ఇతరుల అభిరుచీ, అభిప్రాయాలకంటే తన అభిప్రాయాలకు అనుగుణంగానే చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

మహాలక్ష్మి భర్త శ్రీధర్ చేత కూడా నచ్చచెప్పించే ప్రయత్నం చేసింది. కానీ శ్రీధర్ అంత పెళ్లాం చాటు మొగుడేం కాదు. తమ్ముడి గురించి బాగా తెలిసినవాడు కావడంచేత లౌక్యంగా తప్పించుకున్నాడు.

ఉన్నట్టుండి గోడ గడియారం వేపు చూసాడు మధుకర్. నిముషాలు నిశ్శబ్దంగా కరిగిపోయాయి. నిరీక్షణ ఫలించలేదు. ఆడంగుల సందడితో గదిలోనికి సిగ్గుల మొగ్గలా వచ్చి వాలుతుందనుకున్న చందన రానేలేదు.

అతనిలో సన్నటి సెగలాంటి అసహనం. ఎంతటి సహనం మూర్తీభవించినా వారికైనా అధిక నిరీక్షణ అసహనాన్ని రగల్చక మానదు. ఆ గదిని మదన మందిరంలా అలంకరించారు. అగరొత్తులు వెలిగి సువాసన్ని వెదజల్లి అదృశ్యమైపోతున్నాయి. ఎన్నో పుస్తకాలలో, సినిమాలలో తొలిరేయి గురించి చదివాడు, చూసాడు. కానీ ఫార్మాలిటీస్ ఒకే విధంగా అనిపించినా ప్రతి ఒక్కరికి తొలిరేయి మరొకరి అనుభూతితో పోల్చడం కష్టం. తన క్లోజ్ ఫ్రెండ్ రాఘవకు పెళ్లయి రెండేళ్లు. వాడి అనుభవాలతో కలిపి సూత్రాలను క్రోడీకరించి చెప్పాడు. మధుకర్ వాటిని మననం చేసుకున్నాడు.



ఇక అట్టేసేపు నిరీక్షించడం కష్టంగా తోచింది. లేచి అటూ ఇటూ గడియారంలో పెండ్యులంలా పచార్లు చేయసాగాడు. మరికొన్ని క్షణాలు వెక్కిరిస్తూ వెన్నలా కరిగిపోయాయి.

సరిగ్గా అదే సమయంలో తలుపు 'టక్...టక్'మంటూ చప్పుడైంది. ఉలిక్కిపడి అటువైపు చూసాడు. గడియ వేయని తలుపు మళ్లీ 'టక్...టక్'మంటూ చప్పుడైంది. మధుకర్‌కు గుండె తలుపు తట్టినట్టయింది.

'వెళ్లి తలుపు తీయాలా?' ఒక్క క్షణం

ఆలోచించాడు. తీస్తే తప్పేంలేదు. అయినా ఈ సీను కొంచెం విరుద్ధం అనిపించింది. ఒకవేళ సిగ్గు ఎక్కువై చందన నిరీక్షిస్తున్నదేమో? తీస్తే పోలా! అనుకున్న వెంటనే వెళ్లి తలుపు తీసాడు. తీసిందే తడవుగా తుర్రుమంటూ లోపలికి వచ్చేసి చేతిలో ఒక చిన్న చీటీ ఉంచేసి వచ్చినంత వేగంగా వెళ్లిపోయింది ఓ పదేళ్ల పాప.

ఊహించని విధంగా జరిగిన ఆ సంఘటనకు మధుకర్ ముఖంలో ప్రపంచ వింతలన్నీ ఒకేసారి చూసిన భావాలు పలికాయి. తేరుకుని చేతిలో వున్న చిన్న చీటీ మడతలు విడదీసి చూసాడు.

''ఆ గదిలోకి రాను!

-చందన''

మధుకర్ అయోమయంలో మునిగిపోయాడు.

★★★


మనసు ఒకే విషయం గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నప్పుడు మనిషి మామూలు పనులు కూడా అవకతవకలుగా చేస్తుంటాడు. మర్నాడు ఉదయం మధుకర్ యధాప్రకారం చేయాల్సిన పనులేవీ చేయకుండా ఆ గదిలోనే ఉండిపోయాడు.

ఆ ఇంట్లోవారి ముఖాలు కూడా చూడాలనిపించడం లేదు. ఓరగా వేసివున్న తలుపు తోసుకుని వచ్చింది మహాలక్ష్మి. ఆమె ముఖంలో 'నీ పని ఇంతే కావాలి' అన్న వ్యంగ్యం, వెక్కిరింపు.

''స్నానం చేయమంటున్నారు'' మరిదిని ఉద్దేశించి చెప్పింది.

''వస్తున్నాను'' ముక్తసరిగా చెప్పాడు. రాత్రి జరిగిన అవమానంతో తలెత్తుకోలేకపోతున్నాడు. అవును. వదిన ముఖంలో ఎంత ఈర్ష్యానందం? అవును మరి ఆవిడ చెల్లెల్ని కాదని ఏరికోరి చేసుకున్న చందన గదిలోకే రాలేదు. ఇది తొలిరేయి జరగాల్సిన సంఘటనకు పూర్తి విరుద్ధం. పైగా 'ఆ గదిలోకి రాను' అంటూ టెలిగ్రామ్ మెసేజ్‌లా స్లిప్ పంపించడం ఎంతటి అవమానం?

అసలు చందన కనిపిస్తే గట్టిగా దులిపేయాలన్నంత కోపం. మహలక్ష్మి వుండగానే అలా జరగడం మరింత బాధాకరం.



A కార్టూన్

ఇంక ఎక్కువగా ఆలోచిస్తే పిచ్చి పట్టేట్టుంది. ఆలోచనలను కట్టిపెట్టి స్నానం చేయడానికి గది దాటి బైటకు వచ్చాడు. అతని రాక కోసమే ఎదురు చూస్తున్నదానిలా చందన ఎదురొచ్చి టవల్ అందించింది. చూసి విసురుగా

> **కొన్ని క్షణాలు గడిచాక మెల్లగా చేతిని అతని గెడ్డం వైపు పోనిచ్చి తలను ఇటు వైపు తిప్పకుని అతని కళ్లల్లోకి చూసింది. క్షణకాలం చూపులు రెండూ కలుసుకున్నాయి. ఇప్పడా చూపుల్లో వేడిలేదు. కొంత ప్రసన్నత చోటు చేసుకోవడంతో ధైర్యం చేసి పెదవి విప్పింది.**

టవల్ తీసుకుని బాత్రూమ్‌లోకి వెళ్లిపోయాడు. చందన మనసు బాధగా మూలిగింది.

అతడ్ని దగ్గరకు తీసుకుని నుదుట చుంబించి ఆ కళ్లల్లోకి లాలనగా చూస్తూ అసలు విషయం చెప్పాలని వుంది. కానీ ప్రస్తుతం కుదరదు.

ఎలా?

మధుకర్ బాత్రూమ్ నుండి వచ్చేదాకా అలాగే నిలుచుండిపోయింది. అతను తిరిగి తనకు కేటాయించిన గదిలోకి వెళుతూ చెప్పాడు.

''గదిలోకి రా. నీతో మాట్లాడాలి.''

''సారీ. ఆ గదిలోకి రాను'' చెప్పింది.

విసురుగా వెళ్లిపోయాడు. చందన కళ్లల్లో నీళ్లు చివ్వున చిమ్మాయి.

★★★

''ఇక నేను వెళతాను మధుకర్''

చెప్పింది వదిన మహాలక్ష్మి.

ఏం చెప్పాలో అర్థంకాక 'సరే'నంటూ తలూపాడు.

''మీరిద్దరూ మూడు రాత్రులు అవగానే రండి''.

'మూడురాత్రులు' అన్న మాటలు వత్తి పలుకుతూ చెప్పింది. మధుకర్ పళ్లు బిగుసుకున్నాయి. అలాంటి వ్యంగ్యాలంటే అసలు సహించలేడు.

''నేను రేపు వచ్చేస్తాను'' చెప్పాడు.

''ఇద్దరూ రావాలి'' చెప్పి వెళ్లిపోయింది.

'ఛ! అసలు చందన ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు. పెళ్లంటే ఓ సరదా గేమ్ అనుకుంటోందా? తొలిరేయంటే ఓ పజిల్ అనుకుందా? మధుకర్ మదనపడిపోతున్నంతలో పదేళ్ల పాప పరుగున వచ్చి చేతిలో చిన్న చీటీ వుంచి చక్కావెళ్లిపోయింది.

''నామీద కోపంగా ఉన్నారు కదూ!సారీ. రేపు మీ ఇంటికి వెళ్లేదాకా ఓపిక పట్టండి.

మీ చందన''

ఆ కాగితాన్ని నలిపి వుండచుట్టి ఓ మూలకు విసిరాడు.

'నువ్వే కాదు నేను కూడా చేయగలను' అనుకున్నాడు కసిగా. వెంటనే బట్టలు సర్దుకుని బైటకు వచ్చేసాడు. చందన తల్లి, పెద్దమ్మ విస్తుపోయి చూస్తున్నారు.

''నేను వెళుతున్నాను'' వాళ్లను ఉద్దేశించి చెప్పాడు. వాళ్లు తెల్లబోయి తేరుకుని-

''రేపు అమ్మాయితో కలసి...'' పూర్తి చేయలేకపోయారు. వాళ్ల ముఖాల్లు కూడా మాడిపోయి వున్నాయి.

''నేను వెళుతున్నాను. ఎప్పుడు పంపిస్తారో మీ ఇష్టం'' కోపాన్నంతా మాటల్లో వెళ్లగక్కి బైటకి వచ్చి రెండు నిముషాలు వెయిట్‌చేసి ఖాళీగా వస్తున్న ఆటో ఎక్కేసాడు.

కానీ అతను బయలుదేరిన కొద్దిసేపటికే చందన మరో ఆటో ఎక్కేసిందన్న విషయం అతనికి తెలియదు.

★★★

ఆ రాత్రి బిగదీసుకుని కూర్చున్నాడు మధుకర్. చందన చాలా మామూలుగా వచ్చి అతని పక్కనే కూర్చుంది. తిరిగి ఏదో గుర్తుకు వచ్చినదానిలా లేచి వెళ్లి తలుపు గడియ పెట్టేసి వచ్చింది. అతను కోపంగా ఉన్నాడు. పలకరిస్తే అగ్గయిపోయేట్టున్నాడు.

కొన్ని క్షణాలు గడిచాక మెల్లగా చేతిని అతని గెడ్డం వైపు పోనిచ్చి తలను ఇటు వైపు తిప్పుకుని అతని కళ్లల్లోకి చూసింది. క్షణకాలం చూపులు రెండూ కలుసుకున్నాయి.

## A జోక్స్

### పై చేయి!

శోభనం నాడు 'ఎవరిది పై చేయి?' అనే దానిపై గొడవ పడుతూ చివరకి 'బొమ్మా బొరుసు'తో నిర్ణయించుకుందామనుకుని రూపాయి బిళ్లని పైకెగరేయగా అది అటూ ఇటూ కాకుండా పడడంతో ''ఇప్పుడేం చేసేది?'' అంది భార్య రాజీకి రాకుండా భర్తతో.

''ఇక చేసేదేముంది? ఎ-జోక్స్ చెప్పుకుంటూ రాత్రంతా జాగారం చేయడమే'' అన్నాడు అంతకు ముందే మంచం క్రింద దాక్కున్న పెళ్లి కూతురి తమ్ముడు స్వీట్లు జేబులో కుక్కుకుని బయటకు పారిపోతూ.

★★★

### తినాలనిపిస్తోంది

''నీకు నచ్చిన ఫ్రూట్స్ పేర్లు చెప్పమంటే చింతకాయలు, ఉసిరికాయలు, నిమ్మకాయలు, నారింజ కాయల పేర్లు చెప్తావేంటీ?'' స్వీట్లు తింటూ అన్నాడు పెళ్లి కొడుకు తమ శోభనం నాడు.

''మా ప్రక్కింటి ప్రకాష్‌తో పిక్నిక్‌కి వెళ్లిందగ్గర్నుంచీ అవే తినాలనిపిస్తోందండీ'' అనేసి నాలిక కర్చుకుందా పెళ్లి కూతురు.

-తమ్మిశెట్టి భుజంగరావు(పాలకొల్లు)

# 101 ఆరోజుల్లో...

పోలాప్రగడ
సత్యనారాయణమూర్తి

## నచ్చితే మెచ్చుకోవడమే!

తక్కిన రంగాల సంగతి అలా ఉంచండి.

పత్రికారంగం మాత్రం ఎంతో సుసంపన్నం అయింది తెలుగువారి వల్లే! జాతీయస్థాయిలో అత్యున్నత విలువలుగల పత్రికలుగా పేరు తెచ్చుకొన్న నేషనల్ హెరాల్డ్, అమృతబజార్ పత్రికలని ఆ స్థాయికి తీసుకువచ్చిన సంపాదకులు తెలుగువారు కావడం మనకి గర్వకారణం.

ఇండియన్ జర్నలిజమ్‌ని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్ళారు వారు. ఖుందూరి ఈశ్వరదత్ కానీండి, సి.వై.చింతామణి కానీండి, కోటంరాజు రామారావు, కోటంరాజు పున్నయ్య, ముట్నూరి, కోలవెన్ను రామకోటేశ్వరరావు, టంగుటూరి ప్రకాశం, ఖాసా సుబ్బారావు కానీండి, వీరంతా పత్రికా రంగంలో అతిరథ మహారథులు. ఉన్నత ప్రమాణాల్నీ సత్సాంప్రదాయాల్నీ నెలకొల్పిన మహానుభావులు. పత్రికా స్వాతంత్ర్యంలో జోక్యం చేసుకోబోయిన మహాత్మాగాంధీనే ఎదుర్కొన్న మహానుభావుడు ఒకరైతే, మదన్ మోహన్ మాలవ్యాతో విభేదించి నెగ్గుకొచ్చిన ధీశాలి మరొకరు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రశంసల్ని అందుకొన్న సమర్థుడు ఒకరైతే, 'నా మాట సాగనప్పుడు నాకీ సంపాదకత్వం అవసరం లేదని' రాజీనామా ఇచ్చి వచ్చేసిన మహాయోధుడు ఇంకొకరు-

వారంతా సంపాదకత్వం అనే బాధ్యతని ఎంతో పవిత్రంగా నిర్వర్తించి, ఎలాంటి వత్తిడులకీ, తలవంచకుండా నిర్భయంగా, హుందాగా నిజాయితీగా పనిచేశారు. అలాగే ప్రశంసలతో బాటు విమర్శల్ని కూడా గౌరవించారు. తమని అభిశంసించే రచనల్ని కూడా నిశ్శంకోచంగా ప్రచురించే వారు తమ పత్రికల్లో-

కాని-పైన చెప్పిన అతిరథ మహారథుల గొప్పగుణాల్లో కొన్నిటినైనా పుణికి పుచ్చుకొని, వారు నెలకొల్పిన సత్సాంప్రదాయాల్ని చాలావరకు పాటిస్తూ వచ్చిన, తర్వాతితరం సంపాదకులు కొందరితో నాకు ప్రత్యక్ష పరిచయం ఉంది. వారి హుందాతనం, విశాలహృదయం, నిష్పక్షపాతవైఖరీ ఎంతో ప్రశంసనీయం. అలాంటి మలితరం సంపాదకులలో నార్ల వెంకటేశ్వరరావుగారు ఒకరు. ఇవాళ అరవై ఏళ్ళు దాటిన ప్రతి పాఠకుడికీ, ప్రతి రచయితకీ తెలుసు నార్ల వారు ఎంత నిర్భయంగా ఉండేవారో, తనతో విభేదించిన రచయిత పట్ల కూడా ఎంత హుందాగా నిష్పక్షపాతంతో వ్యవహరించే వారోను-

ఆయనతో నాకు కొన్ని చిత్రమైన అనుభవాలున్నాయి.

సుమారు యాభయి ఏళ్ళక్రితం ఆయన సంపాదకత్వంలో ప్రారంభం అయిన ఒక ప్రసిద్ధ వారపత్రిక మొదటి సంచికకి కథ ఒకటి పంపమని, అప్పటికే నాలుగైదేళ్ళుగా వివిధ పత్రికల్లో రచనలు చేస్తున్న నన్ను అడిగారు. మొదటి సంచికకి రాయలేకపోయాననుకోండి. రెండో సంచికకీ, తర్వాత మరెన్నో సంచికలకీ రాశాను. వాటిలో ఒకటి రెండు ఆయనకి నచ్చక త్రిప్పి పంపారు. అలా పంపిన సందర్భంలో నాకు కోపం వచ్చి, దానికి కుర్రతనం కూడా తోడయి, రెండు మూడు నిష్ఠూరమైన ఉత్తరాలు రాశాను.

ఎంత నిష్ఠూరం అంటే, అప్పట్లో ఆయన ఆ వారపత్రికలో వారం వారం వ్రాసే, "వాస్తవమ్ము నార్ల వారి మాట!" అనే పద్యాల్ని ఘాటుగా విమర్శిస్తూ, "పలకమీద రాసి చెరిపేయ వలసిన మీ పద్యాలపాటి స్థాయి నా కథకి లేదా?" అని ప్రశ్నిస్తూ.

మరోవ్యక్తి అయితే, నా ఉత్తరాలకి కోపోద్రిక్తుడై "ఇంక ఇతను రాసిన కథలు వెయ్యకండి" అని తన పత్రికలోని అనుచరులకి ఆదేశాలు ఇచ్చి ఉండేవాడు. కాని నార్ల ఆ పని ఏం చెయ్యలేదు. తర్వాత పంపిన నా కథలువేస్తూనే ఉండేవాడు. కానైతే ఏదో పని మీద రాజమండ్రి వచ్చి, వెన్నేటి సత్యనారాయణ అనే ఆయన ద్వారా నాకు కబురుచేసి, పిలిపించుకొని, "అలాంటి ఉత్తరాలు రాయడం మంచిది కాదు-నా సలహా ఉడుకురక్తం తగ్గాక కాని మీకు అర్థం కాదు" అని, నన్ను మెత్తగా మందలించారు-అయితే, మా ఇద్దరి మధ్యా స్నేహాన్ని తెంచేయలేదు. తర్వాత పదిహేనేళ్ళకి, ఆ పత్రికతో తగాదా వచ్చి, విజయవాడలో మరో దినపత్రికకీ, దాని అనుబంధంగా ఉండే వారపత్రికకీ నార్ల సంపాదకత్వం వహించారు.

ఆ వారపత్రిక ప్రథమ సంచికకి కూడా నన్ను కథ రాయమన్నారు. నేను యథాప్రకారం రెండో సంచికకీ, తర్వాత ఎన్నో సంచికలకీ కథలు రాశాను.

అప్పుడు ఆడవారు రాసే నవలలకే విశేష ప్రాచుర్యం ఉండేది-అందువల్ల ఆ వారపత్రికని రంగనాయకమ్మ, ద్వివేదుల, సీరియల్స్‌తో ప్రారంభించారు-నేను 'దీపశిఖ' అనే నా నవలని ఆయనకి పట్టిగెళ్ళి ఇచ్చాను. "మగవాళ్ళ నవలలు వెయ్యం అండీ" అన్నారు నార్ల నిష్కర్షగా-నాకు కోపం, పౌరుషం, పట్టుదలా వచ్చింది-"వెయ్యకపోతే వెయ్యకపోయారు-కనీసం, చదవండి" అని వ్రాతప్రతి ఇచ్చి వచ్చాను.

మూడు నాలుగు వారాలు గడిచాయి. ఒకనాడు ఆయనే సంపాదకులుగా ఉన్న ఆ సంస్థ దినపత్రికలో పేజీలో నాలుగో వంతు, పెద్ద ప్రకటన వేశారు. 'దీపశిఖ' నవలని వారపత్రికలో ప్రారంభిస్తున్నట్లు-నేను నవ్వుతూ అడిగాను "ఎందుకు వేస్తున్నా"రని-ఆయన నవ్వుతూనే జవాబిచ్చారు. 'నచ్చింది కనుక' అని. అదీ నార్లవారితత్వం. నచ్చితే మెచ్చుకోవడమే- విభేదించిన వ్యక్తితో కూడా విరోధం పాటించకపోవడం-ఉదార హృదయం అంటే అదీ-

★

---

ఇప్పుడా చూపుల్లో వేడిలేదు. కొంత ప్రసన్నత చోటు చేసుకోవడంతో ధైర్యం చేసి పెదవి విప్పింది.

"సారీ చెప్పానుగా. మాట్లాడండీ."

"సారీతో సరిపోయే విషయమా? అయినా అక్కడ మీ ఇంట్లో ఆ గదిలోకి రానిదానివి ఇక్కడ మా ఇంట్లో ఈగదిలోకి మాత్రం ఎలా రాగలిగావ్?" అడగాలని అనుకున్న విషయాన్ని సూటిగా అడిగేసాడు.

"ఇక్కడ ఈ ఇంట్లో ఈ గదిలోకే కాదు, మీ ఒడిలోకి కూడా వస్తాను. దయచేసి అక్కడ ఆ గది విషయం అడక్కండి" చెప్పింది.

"లేదు. అలా ఎందుకు చేసావో చెప్పాల్సిందే. లేదంటే ఈగదిలో కూడా అంతే" విసుగొచ్చేసింది.

చందన ఆహ్లాదపరిచే చూపులతో మధుకర్‌ని అనునయిస్తూ-

"చాలా చిన్న విషయమే. చెబుతాను. చిన్నప్పటి నుండీ నాకు సెక్సంటే విముఖతేం లేదు. నేను ఇంటర్ పరీక్షలు రాసి సెలవుల్లో ఇంటి దగ్గరే పుస్తకాలతో కాలక్షేపం చేస్తున్న రోజులు. ఒకరోజు..."

'ఆ! ఒకరోజు?" వెంటనే అడిగాడు.

"ఓ మధ్యాహ్నంవేళ అమ్మా నాన్న ఎవరూలేని టైమ్‌లో మా అన్నయ్య డ్యూటీ నుండి వచ్చాడు. వదిన భోజనం వడ్డించింది. భోజనాలు ముగించాక వాళ్లిద్దరూ ఆ గదిలోకి వెళ్లిపోయారు. నాలో ఏంగ్జయిటీ పెరిగిపోయింది. అసలే చిలిపి వయసు. తలుపు దగ్గరకు పోయాను..." చెప్పడం ఆపింది.

"ఆ తర్వాత?" మరింత ఆత్రుతగా అడిగాడు.

"చెప్పలేను. ఏవేవో శబ్దాలు...మూలుగులు."

పెద్దగా నవ్వేసాడు.

"అంటే ఆ గదిలోకి వెళితే ఆ శబ్దాలు, మూలుగులు నీకూ తప్పవని భయపడ్డావా?" అడిగాడు.

"ఒక విధంగా అలాంటిదే. దాంతో ఆ గది అంటే అదో ప్రత్యేకమైన ఫీలింగ్. కొన్నాళ్లకు మరచిపోయి మామూలుగానే ఉన్నాను. కానీ మన పెళ్లయి తిరిగి తొలిరేయి ఆ గదిలోనే ఏర్పాటు చేసేసరికి ఆ ఫీలింగ్స్ గుర్తుకు వచ్చి ఆ గదిలోకి రాలేకపోయాను. ప్లీజ్ అర్థం చేసుకోండి. అంతకుమించి వేరే ఏమీలేదు."

మనసు విప్పి అమాయకంగా చెబుతున్న చందనను దగ్గరకు తీసుకుంటూ తేలికపడ్డ మనస్సుతో నుదుట చుంబించి-

"పిచ్చి చందనా! తెలిసీ తెలియని వయసులో అలాంటి సంఘటనలు నీలో నెగటివ్ ఆలోచనలు కలిగించి లేనిపోని భయాల్ని సృష్టించాయి" చెప్పాడు.

"కావచ్చు. ఇప్పుడు ఈ గదిలో ఎలాంటి ఫీలింగ్స్ లేవు" అతని కౌగిలిలో వొదిగిపోతూ చెప్పింది.

★